నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 05, జనవరి 2024 పేజీలు: 04

## ప్రజా పాలన ద్వారానే సమస్యలకు పరిష్కారం

ఎమ్మెల్యే మేఘా రెడ్డి



5 లో

## షార్ట్ సర్క్యూట్‌తో ..

# రాతిల్లు దగ్ధం..







**ఫోకస్ న్యూస్ శీర్షికపై స్పందన**

**- బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆర్యవైశ్యుల సంఘం**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 4:**

బుధవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో రాత్రులు దగ్ధం అయిన సంఘటన పై నేటి పోకస్ న్యూస్ దినపత్రికలో ప్రచురితం కావడం పట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు బాధితునికి లక్ష రూపాయల నష్టపరిహారం ఆర్థిక సాయం అందించారు. అమ్రాబాద్ మండలం మొల్కమామిడి గ్రామానికి చెందిన నిరుపేద ఆర్య వైశ్యుడు కొండూరు వెంకటరమణ ఇంటిలో బుధ వారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గృహోపకరణాలతో పాటు

2 లో

## పెట్టింది కొండంతా..

# చేసేది గోరంత

- ప్రభుత్వ సొమ్ము బంగమైపోతున్న చూసేదిక్కేలేదు...
- చెంచుల అభివృద్ధి పట్ల ఐటీడీఏ పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థంమౌతుంది.....?
- శిథిల వ్యవస్థకు చేరుకుంటున్న ఫిల్టర్ మిషన్
- చెంచుల దాహార్తిని తీర్చడానికి ఫిల్టర్ మిషన్ బిగించారు,
- ఐటిడిఎ అధ్వర్యంలో లక్షలు కర్చుచేసింద్రు....
- వాడకంలో లేకుండా ముడ్నల్ల ముచ్చటగానే ఫిల్టర్ మిషన్ మిగిలింది.
- ఉపయోగంలో లేదంటున్న పెట్రల్ చేన్ చెంచులు



2 లో



2 లో

## ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల అభివృద్ధి దిశలో నడిపిద్దాం : ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 4**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తో సమీక్ష సమావేశం రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ సమావేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ మాట్లాడుతూ.ఇది ప్రజా ప్రభుత్వం...

# షార్ట్ సర్క్యూట్ తో రాతిల్లు దగ్ధం

(మొదటిపేజీ తరువాయి..)

దుస్తులు, రూ. 2లక్షల నగదు కాలి బూడిద అయ్యింది. విషయం తెలుసుకున్న నేటి న్యూస్ కథనం ప్రకారం ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదిడ్డి శ్యాంసుందర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మహాసభ రాష్ట్ర కార్యదర్శి విసనకర్రల చంద్రకుమార్ తోపాటు పలువురు ఆర్యవైశ్య సంఘం నేతలు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో పాటు బడితునికి ఇద్దరు కుమార్తెలు ఉండడంతో వారి పై చదువుల కొరకై తోటి ఆర్యవైశ్య సహోదరులతో విరాళాలు సేకరించారు. ఈ మేరకు వసూలైన రూపాయలు లక్ష ను బాధితుడు వెంకటరమణ కు తక్షణ సహాయంగా అందజేశారు. కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మహాసభ కార్యవర్గ సభ్యులు బలుసా శ్రీరాములు, సంబు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, అమరాబాద్, అచ్చంఎట, పదర, వెల్దండ, వంగూరు, మండలాల సంఘం అధ్యక్షులు నీల శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, బలుస వేణుగోపాల్, ఉప్పు ఆంజనేయులు, మేడిశెట్టి సురేష్, జిల్లా నాయకులు పాపిశెట్టి శ్యాంసుందర్ మాలే శంకరయ్య పాపిశెట్టి సురేష్, కందికొండ శ్రీధర్, పోలిశెట్టి నరేష్, వాడకట్టు వినోద్, గోవింద్ రమేష్ కామిషెట్టి శ్రీనివాసులు, కందూరి పాండు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్టింది కొండంతా... చేసేది గోరంత...





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 4:**

నల్లమల్ల ఆదివాసి చెంచుల అభివృద్ధి కోసం ఐటిడిఏ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు ఖర్చు చేస్తూన్నామని అధికారులు కాకి లెక్కలకు మాత్రమే పరిమితమౌతున్నరని చెంచు పెద్దలు పలువురు ఆరోపిస్తున్నారు....?క్షేత్రస్థాయిలో సంబంధిత జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల చెంచులకు సరైన న్యాయం చేకూరడం లేదని ఆయా చెంచుపెంటల పెద్దలు యువకులు ఆరోపణలు వ్యక్త పరుస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల పరిధిలోని పెట్రల్ చేన్ చెంచుపె%శీ%టలో గత ఏడు నెలల క్రితం ఐటిడిఏ ఆధ్వర్యంలో చెంచుల దాహార్తిని తీర్చడానికి లక్షల రూపాయలు వెచ్చించి ఫిల్టర్ మిషన్ యంత్రాన్ని బిగించడం జరిగిందని ఆ కాలనీ చెంచులు తెలిపారు. దాహార్తిని తీర్చడానికి ఫిల్టర్ మిషన్ చెంచుల ఉపయోగం కోసం అమర్చడంలో ఒక్కసారిగా వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కొన్నాళ్ళ పాటు ఫిల్టర్ మిషన్ వాడటంలో ఉన్నది. తర్వాత చిన్న సమస్య వల్ల బోరు మోటర్ షార్ట్ సర్క్యూట్ తో చెడిపోవడం పట్ల దాన్ని రిపేరు చేయడంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఉపయోగం లేకుండా పోయిందన్నారు. లక్షల రూపాయలు వెచ్చించిన ఫిల్టర్ మిషన్ బిగించారు. కానీ ఉపయోగంలో లేనందున నేడు శిథిలావస్థకు చేరుకుంటుందని చెంచులు గురువారం ఫోకస్ న్యూస్ తో తెలిపారు. చెంచుల దాహార్తిని తీర్చేందుకు లక్షల రూపాయలు ఖర్చుతో ఫిల్టర్ మిషన్ ను పెట్టారని చెంచులు తెలిపారు. ఫిల్టర్ మిషన్ కోసం పెట్టింది కొండంత అయితే, చేసేది గోరంతన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ఫిల్టర్ మిషన్ ఏర్పాటు చేశమన్న యాది అధికారులు మరిచరాన్నరు. నిరుపయోగంలో ఉన్న ఫిల్టర్ మిషన్ ను ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని చెంచులు కోరుతున్నారు.

# ప్రజా పాలన ద్వారానే సమస్యలకు పరిష్కారం



**-మనిగిళ్లలో 21 లక్షలతో పంచాయతీ భవనం, 24 లక్షలతో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి. జనవరి 4:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ద్వారానే గ్రామాల్లో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం పెద్దమందడి మండలం మనిగిళ్ళ గ్రామంలో 21 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంతో పాటు 24 లక్షలతో చేపట్టిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ సరిత తిరుపతిరెడ్డి, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి శేఖర్ గౌడ్ లతో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో 6 గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీ పథకాలను ఈ నెల 6 వరకు దరఖాస్తులు స్వీకరించి వంద రోజుల్లో అర్హులైన వారికి పథకాల లబ్ధి చేకూర్చేలా కార్యాచరణ చేపట్టామని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు సంబంధిత అధికారులు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చీకర్ చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్ డి ఆర్ డి ఓ నరసింహులు పంచాయతీ అధికారి సురేష్ డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి తహసిల్దార్ కిషన్ ఎంపీడీవో అఫ్జల్ నాయకులు వెంకటయ్య వెంకటేష్ మద్దిలేటి సురేష్ రాములు యాదవ్ రాజ వర్ధన్ రెడ్డి మహేష్ రెడ్డి శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల అభివృద్ధి దిశలో నడిపిద్దాం : ఎమ్మెల్యే వంశీకృష్ణ

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి అలా పనిచేస్తేనే ప్రజల వద్దకు పాలన చేరువవుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో తెలంగాణ ప్రజలు బానిస సంఖ్యలు తెంచుకొని స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారు. నీళు నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉద్యమాలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అదే లక్ష్యంగా ఈ యొక్క ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. ఇది ప్రజా పాలన కాబట్టి ప్రజలు కోరుకునే విధంగా ప్రభుత్వం పని చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా నడుస్తుంది ప్రజలు తమ సమస్యలను ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తు రూపంలో వినతులు అందజేస్తున్నారు వారి వినుతులను సమగ్ర విచారణ జరిపించి వారికి సమన్వయంతో వారి సమస్యలను పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యలన్నిటిని ప్రభుత్వం అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గౌరవ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు డిసిసి అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి , ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఇతర జిల్లా ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు

**-గడ్డు కాలానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరవేసింది.**

**-ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమానికి పెద్ద పీట.**

**-పెబ్బేరు మండలంలోని గుమ్మడం, కంచిరావుపల్లి గ్రామాల్లో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 4:**

ప్రతి నెల ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు అందుతాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలంలోని గుమ్మడం, కంచిరావుపల్లి గ్రామాల్లో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు సరైన సమయానికి ఇవ్వలేదని ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఉండదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి నీటి మూటలుగానే మిగిలిపోయినదని కేవలం పాలకులు వారి స్వలాభం కోసం అభివృద్ధి మంత్రం జపించి అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధి తో పాటు సంక్షేమాన్ని మరిచిపోవడం వల్ల ప్రజలు పలు సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు వంద రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ కంచిరావుపల్లి సర్పంచ్ సుజాత ఉప సర్పంచ్ భాస్కర్ మాజీ జెడ్పిటిసి శోభ రాందేవ్ రెడ్డి ప్రత్యేక అధికారికి మేఘారెడ్డి ఎస్ ఈ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దీపా దాస్ మున్షిని కలిసిన కౌన్సిలర్ బ్రహ్మం చారి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ జనవరి 4:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షిని కౌన్సిలర్ బ్రహ్మచారి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా దీపా దాస్ మున్షిని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయమైన గాంధీ భవన్ కు ఆమె వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశమై వచ్చే పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష చేశారు. అనంతరం ఆమె రాష్ట్ర నాయకత్వంతో పరిచయ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగానే కౌన్సిలర్ బ్రహ్మం చారి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 04:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వినోద్ కుమార్ అన్నారు.శనివారం మండలంలోని చింతలపల్లి గ్రామ ,పెద్ద మంగ్యా తండాలో కొనసాగుతున్న ప్రజాపాలన ను పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పేదలకు వరం అభయహస్తం పథకాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు . అంతేకాకుండా ప్రజాపాలన సభల్లో దరఖాస్తు ఇవ్వలేక పోయిన వారు జనవరి 6వ తేదీ తర్వాత తహసిల్దార్ కార్యాలయాల్లో అందజేసి



రసీదులు పొందవచ్చన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెలా మహిళలకు రూ.2500, అదేవిధంగా గ్యాస్ సిలిండర్‌ను రూ.500 రైతు భరోసా పథకం ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు . గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి నెలా కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత, చేయూత పథకం ద్వారా వృద్ధులకు నెలకు రూ.4వేల పింఛన, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది, సర్పంచులు జాటోత్ శారద రమేష్, కాటం మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నీరజ, ఆంజనేయులు,నాయకులు వెంకటరెడ్డి, బత్తుల యాకయ్య,ఎడ్ల యాకుబ్ రెడ్డి, వడ్లకొండ కుమార్, జాటోత్ రవి నాయక్,తుకారాం, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 04:**

ఆరు గ్యారంటీ లపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఎంపీపీ అంజయ్య, జెడ్పిటిసి శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా ఒక నెల పూర్తి కావస్తున్న ఇప్పటివరకు రైతుబంధు నేటికీ అందకపోవడం దారుణమన్నారు.ఫించన్లు ఒక నెల దాటాక వచ్చాయన్నారు. రెండవ పంట వేసుకోవడానికి సిద్ధంగా ఉన్న రైతాంగానికి నేటికీ రైతుబంధు వేయలేదని,సాగునీటి సౌకర్యం లేదన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులలో ఉచిత



ప్రయాణ సౌకర్యం కల్పించారని,ఈ పథకం వల్ల అనేకమంది ఆటో,క్యాబ్ డ్రైవర్లు జీవితాలు బజారున పడ్డాయన్నారు.వారికి ప్రత్యామ్నాయమైన జీవనోపాధి కల్పించాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తామని చెప్తున్న అనేక సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉన్నదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్,వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్,సర్పంచ్ పందుల యాకయ్య, ఉప సర్పంచ్ గజ్జి రాజు, వార్డు సభ్యులు పులి మురళి, గుండగానీ కవిత, పి, కిరణ్, పయ్యావుల రామక్క, గ్రామ నాయకులు పి.సోమలింగం,టి సోమలింగం,డి. భాస్కర్, పి రాజ్ కుమార్, హెచ్ యాకయ్య, పి ప్రవీణ్, శీలం అండమ్మ, గండు అండమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవో ఎస్ కుమార్ ,ఎం పి ఓ గౌస్, పంచాయతీ కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా దర్శించుకున్న సి.బి.ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ జెడ్పిటిసి డాక్టర్ చెక్కుడు అనురాధ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 4**

అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపొందిన సందర్భంగా డిండి గ్రామంలో వెలిసిన శ్రీ సాయిబాబా దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి సిపిఎం ట్రస్ట్ చైర్ పర్సన్, జెడ్పిటిసి డాక్టర్ చెక్కుడు అనురాధ ఈ



సందర్భంగా ఆలయ అర్చకులు శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వదించడం జరిగినది. తదనంతరం శిరిడి సాయిబాబా క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఆలయ సిబ్బంది ఉన్నారు.



# సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలము వెల్టూర్ గ్రామము లో ప్రజా పాలన కార్యక్రమం

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ బామిని రఘుపతి 4 జనవరి**

గురువారం నాడు వెల్టూరు గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్వో సరస్వతి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి ప్రభు లబ్ధిదారులు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ వెల్టూరు గ్రామ అధ్యక్షులు నాగులపల్లి ప్రభు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీల మేరకు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి గృహ జ్యోతి శివ వికాసం ఇందిరమైన్లు రైతు భరోసా చేయూత ఈ పథకాలాన్ని కూడా ప్రజా పాలనలో ప్రతి ఒక్కరూ లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి నవీన్ గౌస్ ఎం నవీన్ మహబూబ్ ఫయాజ్ సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య విద్యార్థులు




**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 4**

అచ్చంపేట పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య పాఠశాలల్లో నిర్వహించారు అందులో భాగంగా అచ్చంపేట పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థులు వాళ్ల ప్రతిభను కనబరిచారు. మరియు ఈ విధంగా ఎం టి స్ ఓ 24మంది, ఈ టి ఎస్ ఓ లో 10మంది, ఎస్ టి ఎస్ ఓ లో 22మంది, జిటిఎస్ వో లో 18 మంది, ఏటీఎస్ ఓ లో 14మంది, మొత్తం 88మంది విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ ఘనతను సాధించారు. అచ్చంపేట పట్టణంలోని శ్రీ చైతన్య గుర్తింపు తెచ్చే విధంగా వారి ప్రతిభను కనబరిచిన విద్యార్థులతో పాఠశాల ఆవరణంలో జయకేతనముతో విద్యార్థులను ప్రోత్సహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు పథకాలతో సత్కరించడం జరిగింది. శ్రీ చైతన్య యాజమాన్యం ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడంలో ముందుంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం శ్రీధర్ సార్ , శ్రీవిద్య మేడం , ఏజీఎం భాస్కర్ రెడ్డి , కోఆర్డినేటర్ మధు ,అకాడమిక్ డీన్ బళ్లారి తిరుపతయ్య, ఇంచార్జిలు, సిహెచ్. దుర్గాప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దరఖాస్తుల కొరకు దళారీలను ఆశ్రయించరాదు

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 04:**

దరఖాస్తుల కొరకు వాటిని పూరించేందుకు దళారీలను ఆశ్రయించరాదని ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేసినట్లు మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభయహస్తం పథకం కింద దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శాసనసభ్యులు మురళి నాయక్ హాజరై మాట్లాడుతూ నిరుపేదల ఆర్థిక అభివృద్ధి పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం కింద పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వమే దరఖాస్తులను ఉచితంగా అందిస్తున్నది అన్నారు అదేవిధంగా దరఖాస్తులను పూర్తి సమాచారం నింపేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అధికారులను కూడా నియమి ంచిందని లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారీలను ఆశ్రయించరాదని అధికారులను సంప్రదించాలన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు రెడ్యాల, జమాళ్ళపల్లి, నడిగూడ, గడ్డిగూడెం గ్రామాల కు బస్సు సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రహదారి విస్తరణ కూడా చేపడతామన్నారు. ప్రజా పాలన కార్యక్రమం పై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మరాదన్నారు ఆధార్ కార్డు జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ వంటివి జత చేసి ఇవ్వాలని ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదన్నారు. మీసేవ కేంద్రాలు ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ప్రతి ఇంటి తలుపు సంక్షేమం పథకంతో తడుతుందని ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావివ్వరాదన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు తమది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని మరో మారు గుర్తు చేశారు. అనంతరం సభ ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బండ వెంకన్న బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై తమ కళా ప్రదర్శనలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.





ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి నియోజకవర్గ అధికారి సూర్యనారాయణ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎంపీటీసీ చింతల లలిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ జనవరి 04:**

నేటి ప్రజలకు ఆదర్శం గుగ్గిళ్ల దివ్యమూర్తి అతని ప్రజ్ఞ ప్రతిభ అద్భుతం అపూర్వమైన జ్ఞాపకశక్తి కలిగి అందర్నీ ఆశ్చర్యపరుస్తున్న వ్యక్తి గుగ్గిళ్ల దివ్యమూర్తి ఒక అంశాన్ని లేదా కొన్ని అంశాలను కొద్ది రోజులు జ్ఞాపకం పెట్టుకోవడం ఆ తరువాత అవి తిరిగి బయటకు చెప్పడం చాలా కష్టతరం కానీ ఏ అంశాన్ని అయినా కొన్ని నెలలు లేదా కొన్ని ఏళ్లపాటు పదిలంగా జ్ఞాపకం పెట్టుకుని అడిగిందే తడవగా అనర్గళంగా అప్పజెప్పడం మరింత కష్ట సాధ్యం అయితే ఇదేమి ఏమాత్రం కష్ట సాధ్యం కాదని జ్ఞాపక శక్తిని పదిలంగా ఉంచుకొని కొద్దిగా సాధన చేస్తే ఏ అంశాన్ని అయినా జ్ఞాపకం పెట్టుకుని మెదడులో పదిలంగా భద్రపరుచుకోవచ్చునని చెబుతున్నాడు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి



మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ దివ్యమూర్తి ఈ చిత్రంలో కనిపిస్తున్నది ఇతనే ఇతని తల్లిదండ్రులు గుగ్గిళ్ళ ముత్తిలింగం రమ వ్యవసాయం చేసుకుంటారు దివ్యమూర్తికి ఒక అక్క ఒక చెల్లి ఉన్నారు అయితే ఇతను ఎనిమిది వేలు అంశాలకు పైగా చూడకుండా చెప్పగలడు పరికరాల పేర్లు శాస్త్రవేత్తల పేర్లు కేంద్ర మంత్రుల పేర్లు రాష్ట్ర మంత్రుల పేర్లు జిల్లాల పేర్లు రాష్ట్రాల పేర్లు సమకాలిన రాజకీయాల పరిస్థితుల వివరాలు అనేక అంశాలు అనర్గళంగా చెప్పగలడు చూడకుండా ఇతను 2500 పైన పుస్తకాలు చదివారు చదవడమే కాకుండా ప్రతి అంశాన్ని కూడా గుర్తు పెట్టుకునే నేర్పరి ఇతను గతంలో జరిగిన అనేక పోటీ పరీక్షల్లో జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అనేక అవార్డులు 28 అవార్డులు పైన గెలుచుకున్నాడు ఇతను ఆరు లక్షల పదాలకు పైగా చూడకుండా చెప్పగలడు ఇతనికి అపర మేధావి మేధావి జ్ఞాపకశక్తి అనే అనేక అవార్డులు లభించాయి ఇతను 72 మంది ప్రముఖుల మిమిక్రీలు చేయగలడు పాటలు కూడా పాడగలడు ఇలాంటి వ్యక్తిని అనేకమంది ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని మా పేపర్ కోరుకుంటుంది అదేవిధంగా లక్షసాధనతో ముందుకు వెళుతున్న గుగ్గిళ్ళ దివ్యమూర్తి ఆశయం నెరవేరాలని ఆశిద్దాం.



# కొత్త రేషన్ కార్డ్స్ ఇవ్వండి ఉచిత బియ్యం ఇస్తాం:సతీష్ మాదిగ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫొటోస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 4**

ప్రజల వద్ద పాలనలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది అయితే ఈ కార్యక్రమం ఆరో తారీకు ముగుస్తుంది కనుక, వెనువెంటనే ఈ కార్యక్రమంలో ప్రజల అడిగిన డిమాండ్స్ ను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. అందులో భాగంగా అన్ని రేషన్ కార్డ్స్ వెంటనే ఇచ్చినచో కేంద్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ వెంటనే ఈ యొక్క కొత్త రేషన్ కార్డ్స్ వాళ్లకు ఐదు కిలోల బియ్యం ప్రతినెల వెంటనే అందిస్తామని అని విజ్ఞప్తి చేస్తున్నాం. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ గారిని ఎన్నుకోవడానికి అన్ని వర్గాల ప్రజలు మరియు అన్ని రాజకీయ పార్టీలో ఉన్న ప్రజలు ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ గారిని ప్రధానమంత్రి చేయడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని సతీష్ మాదిగ గారు తెలియజేశారు.

అయోధ్యలో రామాలయ నిర్మాణం జరుగుటకు ప్రధానమైన కారకులు కర సేవకులు వాళ్ళ వాళ్ల త్యాగ ఫలితమే నేడు రామాలయ నిర్మాణం. దేశంలో ఉన్న కరసేవకులను గుర్తించి వారికి ప్రత్యేకమైన భృతి ప్రత్యేకమైన ఉపాధి కల్పించాలని నరేంద్ర మోడీ గారిని కోరారు. అచ్చంపేట లోని తన నివాసంలో విలేకర్ల సమావేశం లో సతీష్ మాదిగ తో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్, తాలూకా కన్వీనర్ మాక్తల రెనయ్య పాల్గొన్నారు.

# రావినూతల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన - సర్పంచ్ కోమ్మినేని ఉపేందర్



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 04:**

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలు పెద్ద ఎత్తున ప్రజాపాలన వేదికకు తరలివస్తున్న వస్తున్నారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో గురువారం నాడు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సర్పంచ్ కోమ్మినేని ఉపేందర్ పరివేక్షించారు. ప్రజల వద్ద నుంచి దరఖాస్తుల స్వీకరించారు ఉదయం నుంచి రావినూతల గ్రామంలో భారీగా క్యూలైన్లో దర్శనమిచ్చారు. జనవరి 6వ తేదీ వరకు అధికారులు ప్రత్యేక కౌంటర్లు ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా గ్రామంలో యువతను వాలంటరీలుగా నియమించి దరఖాస్తులు నింపేందుకు సహకరించాల్సిందిగా సర్పంచ్ కోమ్మినేని ఉపేందర్ వాలంటరీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.